విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 25-07-2025 | సంపుటి : 11 | సంచిక : 173 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## ఏపీలో మరిన్ని నూతన పరిశ్రమలకు కేబినెట్ ఆమోదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం జులై24) ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు.2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇలా ఎన్ని రోజులు క్రమబద్ధీకరణ చేసుకుంటూ వెళ్తామని కేబినెట్‌లో వ్యాఖ్యానించారు మంత్రి నాదెండ్ల మనోహర్. అందువల్లే మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుందామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## బీఎస్-6 వాహనాలనూ నిషేధిస్తారా.. ఈ నెల 28న సుప్రీంకోర్టు కీలక విచారణ

నేషనల్ క్యాపిటల్ రీజియన్ లో పెట్రోల్, డీజిల్ వాహనాలకు నిర్దేశించిన వయో పరిమితి బీఎస్-6 ప్రమాణాలు కలిగిన వాహనాలకు సైతం వర్తిస్తుందా లేదా అని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 28న విచారించనున్నది. వాస్తవానికి పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు, డీజిల్ వాహనాలకు కేవలం పదేళ్లు మాత్రమే వయో పరిమితి ఉంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ ముందుకు వచ్చిన పిటిషన్‌ను విచారించేందుకు అంగీకరించింది. ఈ విషయం చాలా ముఖ్యమైందని.. కోర్టు సూచనలను విస్మరించి ప్రభుత్వం నియమాలను అమలు చేయడం లేదని పిటిషన్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఢిల్లీలోని కాలుష్యాన్ని నియంత్రించడానికి సుప్రీంకోర్టు ఇప్పటికే వాహనాలకు వయో పరిమితులను నిర్ణయించిందని న్యాయవాది తెలిపారు.కోర్టు ఆమోదం లేకుండా వాటిని మార్చే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కొత్త టెక్నాలజీ వాహనాలకు పాత నియమాలే వర్తిస్తాయో లేదో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, అందరి దృష్టి ఈ నెల 28న జరిగే విచారణపై ఉన్నది. ఎన్‌సీఆర్‌లో నడుస్తున్న కొత్త బీఎస్-6 వాహనాలను కూడా నిర్దిష్ట సమయం తర్వాత నిలిపివేస్తారా? లేదంటే ఉపశమనం ఇస్తారా? అనేది వేసి చూడాల్సిందే. చట్టం ప్రకారం, ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం (ఔఅఫ్)లో డీజిల్ వాహనాల ప్రస్తుత జీవితకాలం 10 సంవత్సరాలు. అన్ని పెట్రోల్ వాహనాలకు 15 సంవత్సరాలు. పెరుగుతున్న కాలుష్య స్థాయిలను తగ్గించే ప్రయత్నంలో 2015లో భారతదేశ జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఔఉ) ఎన్‌సీఆర్‌లో పదేళ్ల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నడపడానికి అనుమతించకూడదని ఆదేశించిందని పలు నివేదికలు పేర్కొన్నాయి.

## 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు

### పెట్టుబడులే లక్ష్యంగా సిఎం పర్యటన



అమరావతి,జూలై24 ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు- ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టు-బడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టు-బడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ-, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టు-బడులు పెట్టాల్సింది గా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ- కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఎపిలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు. ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టు-బడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టు-బడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ- కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్-టె-క్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు.


## ఇండియా, ఇంగ్లాండ్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం



భారత్-బ్రిటన్ సంబంధాల్లో ఇవాళ చరిత్రాత్మక రోజు అని ప్రకటించారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. చాలా ఏళ్ల కృషి తర్వాత భారత్-బ్రిటన్ మధ్య సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగడం సంతోషకరమన్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతామని మోదీ చెప్పారు. బ్రిటన్, భారత్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని కూడా మోదీ తెలిపారు.భారత్‌లో త్వరలో ఆరు బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇరుదేశాల సేవల రంగం.. ఆర్థిక, సాంకేతిక రంగాలకు ఊతమిస్తుందని మోదీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా సులభతర వాణిజ్య విధానానికి మరింత ఊతం వచ్చిందని వ్యాఖ్యానించారు. 'ఇరుదేశాల మధ్య ఉపాధి కల్పన అవకాశాలు విస్తృతం అవుతాయి. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా సాగుతున్నాం.' అని మోదీ తెలిపారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్టణం,జూలై24: ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని హెచ్చరించారు. నీరు, కరెంటు- రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని నిల్వ చేసుకోవాలి.




## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

### రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే
### రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
### తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
### మోడీ ఒరిజినల్‌లో బీసి కాదు...కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూలై24: స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు.

## ఎపిలో పెట్టుబడుల వెల్లువ

### నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం
### వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి




అమరావతి,జూలై24: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడింది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

# సంపాదకీయం

శుక్రవారం 25-07-2025

## మేకిన్ ఇండియా సక్సెస్ స్టోరీ

ఓవైపు రష్యా – ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. మరోవైపు ఇజ్రాయెల్ – పాలస్తీనాల మధ్య వార్ సాగుతోంది. ఇజ్రాయెల్ – ఇరాన్ల మధ్య పరిమిత యుద్ధం జరిగింది. ఇదే సమయంలో ఇండియా – పాకిస్థాన్‌ల మధ్య కూడా యుద్ధం జరిగింది. అయితే, మిగతా యుద్ధాల్లో జరగని చర్చ ఇండియా – పాకిస్థాన్ యుద్ధం తర్వాత జరుగుతోంది. అదే ఆయుధాల వినియోగం. రష్యా ఉక్రెయిన్ కన్నా బలమైన దేశం. ఇజ్రాయెల్ యుద్ధ సన్నద్ధత, ఆయుధ వ్యవస్థల విషయంలో పాలస్తీనా, ఇరాన్ కన్నా బలమైన దేశం. కానీ ఈ రెండు దేశాలు తమ ప్రత్యర్థులపై దాడులు చేసే క్రమంలో వారి బలంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రష్యా రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్నా, ఆ యుద్ధంలో విజయం సాధించలేకపోతోందన్నది ప్రధాన ఆరోపణ. ఇక ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందినప్పటికీ, ఇరాన్ వేసిన కొన్ని రాకెట్లను అడ్డుకోలేకపోయిందన్న వాదన వినపడింది. బ్రహ్మోస్ క్షిపణులు ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా మన దేశం పాకిస్థాన్‌పై తొలిసారిగా బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగించింది. ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిగా గుర్తింపు ఉంది. భారత్ – రష్యా సంయుక్తంగా ఈ మిస్సైల్‌ను డిజైన్ చేసినప్పటికీ, మన దేశ సాంకేతికత, డిజైన్, తయారీలో భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. ఈ క్షిపణికి మన దేశంలోని బ్రహ్మపుత్ర నది పేరును, రష్యాలోని మోస్క్వా నది పేర్లను కలిపి ఈ క్షిపణికి బ్రహ్మోస్గా నామకరణం చేశారు. ఈ మిస్సైల్ వేగం, కచ్చితంగా పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలు, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడంలో కీలకంగా పనిచేశాయి. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మన దేశీయంగా (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థ. ఇది సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి వ్యవస్థ. ఇది మధ్య శ్రేణి క్షిపణులను, తక్కువ ఎత్తులో వచ్చే శత్రు డ్రోన్‌లను అడ్డుకునేందుకు వినియోగిస్తారు. దీని తయారీలో డీఆర్‌డీవోతో పాటు భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కలిసి ఉత్పత్తి చేశాయి. ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్స్ 25 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంది. దీని వేగం సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తుంది. అంటే శబ్దం కంటే 2.5 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించే క్షిపణి వ్యవస్థగా చెప్పవచ్చు. దీనికి ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే, ఇది డ్రోన్‌లు, యుద్ధ విమానాలను, హెలికాప్టర్లను, వాటితో పాటు క్రూయిజ్ క్షిపణులను కూడా అడ్డుకోగలదు. అంతేకాదు, ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగలిగే సామర్థ్యం ఆకాష్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. ఇందులో ఏర్పాటు చేసిన రాజేంద్ర అనే రాడార్ వ్యవస్థ మల్టీపుల్–ఫంక్షన్ ఫేజ్డ్–అరే రాడార్ను వినియోగిస్తుంది. ఈ రాడార్ వల్ల ఒకేసారి అనేక టార్గెట్‌లను ఇది ట్రాక్ చేయగలదు. అప్పటికప్పుడు ఆ లక్ష్యాలను ఛేదించేందుకు ఆకాష్ క్షిపణులకు డైరెక్షన్ ఇవ్వగల సామర్థ్యం ఉంది. దీని ద్వారా పాకిస్థాన్ మన సరిహద్దుల నుండి ప్రయోగించిన డ్రోన్‌లను గుర్తించి, వాటిని జామ్ చేసి, ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సైనిక స్థావరాలతో పాటు డ్రోన్ దాడుల నుండి ప్రజలను, వారి ఆస్తులను కాపాడటంలో విశేషంగా పనిచేశాయని చెప్పాలి. సరిహద్దులను దాటి వచ్చే డ్రోన్‌లను గుర్తించడం, వాటిని జామ్ చేసి ధ్వంసం చేయడం ఈ డీ4 యాంటీ–డ్రోన్ సిస్టమ్స్ పని. మన దేశంలోని కీలక సైనిక స్థావరాలు, వ్యూహాత్మక ప్రాంతాలు, నగరాలు, పట్టణాలను శత్రు డ్రోన్‌ల నుండి కాపాడే రక్షణ వ్యవస్థగా దీన్ని రూపొందించారు. తక్కువ రాడార్ క్రాస్ సెక్షన్ ఉన్న చిన్నపాటి డ్రోన్‌లను కూడా గుర్తిస్తుంది. డ్రోన్‌ల కమాండ్ అండ్ కంట్రోల్ సిగ్నల్‌లను, అలాగే సిగ్నల్‌లను గుర్తించి, ట్రాక్ చేస్తుంది. పగలు, రాత్రి తేడా లేకుండా డ్రోన్‌లను గుర్తించి నిర్ధారించడానికి, ట్రాక్ చేయడానికి ఇందులో ఏర్పాటు చేసిన ఎలక్ట్రో–ఆప్టికల్/ఇన్‌ఫ్రారెడ్ సెన్సార్లు ఉపయోగపడతాయి. ఇక ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ అల్గోరిథంలను వాడి, ఏ లక్ష్యాన్ని గుర్తించిందో ఆ టార్గెట్ ఉద్దేశాన్ని, ముప్పు ఎక్కడ ఉంది, ఏ స్థాయిలో ఉందని అంచనా వేసి, తదనుగుణంగా వేగంగా నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యం ఉంది. ఇది కృత్రిమ మేధస్సుతో కూడిన గగనతల నియంత్రణ, నివేదన వ్యవస్థగా చెప్పవచ్చు. ఏఐ ఆధారిత వ్యవస్థ. దీన్ని డీఆర్‌డీవో, ఇస్రో, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేసిన వ్యవస్థే ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ. ఇది కేవలం ఒక క్షిపణి వ్యవస్థగా చెప్పలేం. ఇది వైమానిక స్థావరాలు, రక్షణ సంస్థల ఆస్తులను శత్రువుల దాడుల నుంచి కాపాడుతుంది. శత్రువుల దాడులను ట్రాక్ చేయడం, వాటికి ప్రతిస్పందించడంలో సహాయం చేసే పాత్ర ఆకాష్ తీర్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ప్రత్యేకత. వివిధ రక్షణ వ్యవస్థల నుంచి అంటే రాడార్లు, క్షిపణి వ్యవస్థలు, శాటిలైట్స్ నుండి వచ్చే సమాచారం సేకరించి, వాటిని పరిశీలించి, అవసరమైన సమాచారాన్ని ప్రాసెస్ చేసి అందిస్తుంది. ఇందులో ఉపయోగించే ఏఐ టెక్నాలజీ ద్వారా డ్రోన్‌లు, క్షిపణులు, విమానాలను ట్రాక్ చేసి గుర్తించడం, వాటిని ఎదుర్కొనేందుకు తక్షణ నిర్ణయాలను తీసుకుంటుంది. సాధారణ ఎయిర్ డిఫెన్స్‌లతో పోల్చితే ఆకాష్ తీర్ చాలా వేగంగా లక్ష్యాలను గుర్తించి, వేగంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. మానవ ప్రమేయం లేకుండానే శత్రు టార్గెట్‌లను గుర్తించి, వాటిని రక్షణ వ్యవస్థలకు ఆదేశాలు ఇవ్వగల సామర్థ్యం ఈ వ్యవస్థ ప్రత్యేకత. డ్రోన్ స్వార్మ్ అంటే ఒకే లక్ష్యాన్ని ఛేదించేందుకు ఎక్కువ సంఖ్యలో వచ్చే డ్రోన్‌లను అడ్డుకుని నియంత్రించగల సామర్థ్యం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు ఉంది. పిస్టన్ డ్రోన్ అనేది పిస్టన్ ఇంజిన్‌తో నడిచే డ్రోన్. డ్రోన్‌లు సాధారణంగా ఎలక్ట్రిక్ మోటార్ల ద్వారా నడిచేలా తయారవుతాయి. ఇందుకు బ్యాటరీలను వినియోగిస్తారు. అయితే, పిస్టన్ డ్రోన్‌లు బ్యాటరీలతో వాడే ఎలక్ట్రిక్ మోటార్లతో కాకుండా పెట్రోల్ లేదా ఇతర ద్రవ ఇంధనాలతో పని చేసే పిస్టన్ ఇంజిన్‌ను వినియోగిస్తారు.

# హస్తినకు చేరిన ఈటెల, బండి పంచాయితీ



హైదరాబాద్, జూలై 24, ఇద్దరు బీజేపీ నేతల పంచాయితీ చివరకు ఢిల్లీ పెద్దల వద్దకు చేరింది. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ పర్యటనలో భాగంగా చేసిన కామెంట్స్ ఈటల వర్గాన్ని మనస్తాపానికి గురిచేయడం. అక్కడి బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజీనామా చేయడం. ఈటల వర్గం లోని నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ శామీర్పేటలో ఈటల నివాసంలో ఆయన్ను కలవడం, వారి బాధలను వ్యక్తం చేయడంతోపాటు బండి తో పాటు హుజురాబాద్ బీజేపీ నాయకుడు కృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తూ ప్రసంగించడంతో పాటు, ఎంపీ బండి, ప్రస్తుత హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య సయోధ్య కుదిరిందని, ఈటలను పార్టీ నుంచి బయటికి పంపిస్తా అని ఇద్దరు మాట్లాడుకుంటున్నారని, సోషల్ మీడియాలో ఈటలపై దారుణంగా ట్రోల్ చేస్తున్నారని ఒక్కరొక్కరు తమకు తోచిన విధంగా ఆయన ముందు మాట్లాడారు. అలాగే కొంతమంది బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు వారి పరిస్తితి, బీజేపీ లో చేరిన తర్వాత ఉన్న పరిస్థితి నీ భేరిజువేసుకొని మాట్లాడం గమనార్హం. అందరి ప్రసంగాల్ అనంతరం మాట్లాడిన ఈటల పరోక్షంగా ఒక వ్యక్తిని ఉద్దేశించి వాడివేడి గా విరుచుకుపడ్డారు. అయితే ఆయన మాట్లాడిన మాటల్లో కొన్ని వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎపిసోడ్ సంచలనం సృష్టించింది. ఈ ఎపిసోడ్ పై ఎంత రాద్ధాంతం జరుగుతున్నా ఆ విషయంపై ఎవరు కామెంట్ చేయొద్దని బండి తన అనుచర వర్గానికి సూచించినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంటే పార్టీ పెద్దలు ఈ విషయంపై దృష్టిసారించారని, ఒకవేళ తమవైపు నుంచి తప్పుగా మాట్లాడితే ఇబ్బంది అవుతుందని ముందే గ్రహించిన ఆయన అందుకు అనుగుణంగా త పార్టీ నాయకులను ముందే హెచ్చరించినట్లు భావిస్తున్నారు. అయితేబండి వర్గంతో పాటు రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, నేతలు సైతం ఈ టాపిక్ పై మాట్లాడేందుకు నిరాకరించడంతో పార్టీ అధిష్టానం వారికి స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. బీజేపీ ఎంపీ విశ్వేశ్వర రెడ్డి బీజేపీ ఎంపీలతో కలిసి తన నివాసంలో విందు ఏర్పాటు చేసిన సందర్భంగా వారు మాట్లాడుకున్న విషయాల్లో బండి, ఈటల వ్యవహారం చర్చకు రాలేదని, ఆ విషయం తన పరిధిలో లేదని మీడియాకు చెప్పడం, ఆ విషయంపై పెదవి విప్పేందుకు కూడా అయిష్టత వ్యక్తం చేయడం గమనార్హం. అయితే ఈ విందుకు కేంద్ర మంత్రులిద్దరూ బండి సంజయ్, కిషన్ రెడ్డి హాజరు కాలేదు. అది కూడా మీడియాలో చర్చకు దారితీసింది. అయితే ఈటల, బండి వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు చేస్తూ ఇరువురు నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు కూడా మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. అయితే ఈటల తన అనుచర గనంతో మాట్లాడినప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకెళతానని వ్యాఖ్యానించడం తో ఈ వాదనకు బలం చేకూరింది. అయితే వీరిద్దరు అధిష్టానానికి ఏ అంశాలపై ఫిర్యాదు చేశారో ఇదమిత్థంగా తెలియకపోయినా, కొంతమంది విశ్లేషకులు ఆ ఫిర్యాదులను తాము చదివినట్లు, తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పడం విశేషం. పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, అసంతృప్తిని వ్యక్తం చేయడం లాంటి విషయాలన్ని బయటికి పొక్కకుండా జాగ్రత్త పడుతారు. ఆ విషయాలు బయటికి వస్తే పార్టీ ఇమేజ్ మరింత దెబ్బతింటుందని అందుకే ఈ విషయాల్లో జాగ్రత్తగా ఉంటారు. మీడియాకు లీక్ లు ఇవ్వడం కూడా బీజేపీ లో వ్యూహాత్మకమే. పార్టీ అధిష్టానం ఈ విషయంలో చాలా సీరియస్ గా నిర్ణయాలు తీసుకుంటుంది. అవసరమైన పక్షంలో ఎంతటి వారినైనా పార్టీ బయటికి పంపించేందుకు వెనుకాడరు. అయితే వీరిరువురి అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నివేదిక తీసుకొని చర్చించిన పిదప అధిష్టానం నిర్ణయం ఉంటుంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఏమైనా పొరపొచ్చాలున్నా, అధిష్టానం మాత్రమే వారిద్దరి మధ్య సయోధ్య కుదుర్చేందుకు పూనుకుంటుంది. పార్టీలో వేరే నాయకులు ఈ విషయంపై మాట్లాడితే పార్టీ సహించదనే విషయం తెలిసిందే. అయితే అధిష్టానం ఎప్పుడూ, ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్యం లేదు. స్తానిక సంస్థల ఎన్నికలో పార్టీ కార్యకర్తలను గెలిపించుకునే ఈ సమయంలో గొడవ పడడం విషయంలో పార్టీ సీరియస్ గా స్పందించ కన్నా, సంయమనంతో వ్యవహరించాలని, అందరిని కాపుకుపోవాలని మాత్రమే సూచిస్తారని అభిప్రాయం వ్యక్తమవుతుంది. బీజేపీ లో జరుగుతున్న అంతర్యుద్ధం మధ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తలదూర్చారు. ఈ ఎపిసోడ్ ను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆయన ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. శామీర్ పేటలో ఈటల మాట్లాడిన మాటలను కోట్ చేస్తూ కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ఈటలను విమర్శించడం, ఈటల వెంట ఉన్న వారిపై సానుభూతి ప్రదర్శిస్తూ వారిని తిరిగి బిఆర్ఎస్ లో చేరాలని, వారి కోసం పార్టీ ద్వారాలు ఎప్పుడూ తేరుకునే ఉంటాయని స్పందించడంతో మరో కొత్త ఎపిసోడ్ కు తెరలేపారు. ఈటల సమావేశంలో కొంతమంది నాయకులు బిఆర్ఎస్ ను అక్కున చేర్చుకుంటూ మాట్లాడడం, ఆ పార్టీలో ఉన్నప్పుడే తమకు మంచిగా ఉండేదని మాట్లాడడం కూడా కారణం కావచ్చు. అయితే ప్రస్తుతం కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తిప్పికొట్టేందుకు ఈటల వర్గంలో ఒక్కరు ముందుకు రాకపోవడంపై కూడా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఈ సమయంలో ఏ పరిణామాలకు దారితీస్తుందో వేచిచూడాల్సిందే.

# నాగం.. రాజకీయ సన్యాసం



మహబూబ్ నగర్ జూలై 24,)నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ మోస్ట్ నాయకుడు నాగం జనార్ధనరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు సీఎం పోస్టు మినహా అన్ని పదవులు అనుభవించిన దిగ్గజం. అలాంటాయన రాజకీయ ప్రస్థానానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి డిసైడ్ అయ్యారంట. ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన ఆయన.. తర్వాత పరిణామాలతో తీసుకున్న ఒక్క నిర్ణయంతో అధ:పాతళానికి వెళిపోయారు. నాటి నుండి ఎన్ని ప్రయత్నాలు చేసినా నాగంకు రాజకీయంగా ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడు వైరాగ్యంతో రాజకీయాలకు రిటర్మెంట్ ప్రకటించాలని చూస్తున్నారంట.. తన స్థానంలో వారసుడ్ని తీసుకొచ్చేందుకు పొలిటికల్ కోచింగ్ మొదలుపెట్టారంట.. ఇంతకీ నాగం వారసుడు ఎవరు? నాగర్‌కర్నూల్ పేరు చెప్తే గుర్తుకొచ్చే నాగం జనార్ధన్‌రెడ్డి. నాగర్ కర్నూల్ నియోజకవర్గం అంటే నాగం అంటే.. నాగర్ కర్నూల్ అంటే నాగం అన్న రీతిలో, తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక వెలుగు వెలిగారు నాగం జనార్ధనరెడ్డి. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబరు టూగా ఉమ్మడి రాష్ట్రంలో గట్టిగానే చక్రం తిప్పారు ఆ సీనియర్ నాయకుడు. సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా పనిచేసి చరిత్ర ఆయన సొంతం. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు సార్లు నాగం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుమంత్రిగా పనిచేసిన నాగం జనార్ధన్ రెడ్డి నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో పట్టు సాదించారు. చంద్రబాబుతో విభేదించి టీడీపీకి రాజీనామా. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా క్యాంపస్లో తనపై దాడి తర్వాత తెలంగాణా కోసం టిడిపి అధినేతతో విభేదించి పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తన రాజీనామా ఆమోదింప చేసుకోవడం కోసం అసెంబ్లీలో అప్పట్లో ఆయన చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఆ క్రమంలో తెలంగాణా నగారా స్థాపించి తెలంగాణా కోసం బలిదానాలు వద్దు కొట్లాడి తెచ్చుకుందామంటూ భరోసా యాత్ర నిర్వహించారు. తిరిగి నాగర్ కర్నూల్ ఉప ఎన్నికల్లో స్వతంత్రుడిగా పోటీ చేసి గెలుపొందారు. తర్వాత తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీలో చేరారు. బీజేపీ ఆయనకు సముచిత ప్రాధాన్యత కల్పించింది. నాగంతో పాటు కుమారుడికి టికెట్ ఇచ్చిన బీజేపీ. నాగం జనార్ధనరెడ్డికి 2014 ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ ఆయన కుమారుడు నాగం శశిధర్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో తండ్రి కొడుకులు ఇద్దరు పరాజయం పాలవ్వడంతో రాజకీయంగా ఆయన పతనం ప్రారంభమైందన్న అభిప్రాయం ఉంది. అయితే తర్వాత బీజేపీలో ఇమడలేక 2018 ఎన్నికల నాటికి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్ధన్‌రెడ్డి 2022 డిసెంబరు 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితురాలయ్యారు. నాగం జనార్ధన్ రెడ్డి 2023 ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ టికెట్ ఆశించగా, కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అక్టోబరు 31న తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తన స్థానంలో కుమారుడ్ని తీసుకురావడానికి నాగం సన్నాహాలు. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో నాగం జనార్ధనరెడ్డి రాజకీయాలకు గుడ్ బై చెప్పి తన కుమారుడిని తన ప్లేస్‌లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారంట.. నాగం వారసుడు శశిధర్‌రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. దాంతో డైరెక్ట్ ఎమ్మెల్యేగా కాకుండా లోకల్ లెవెల్ లో కుమారుడు పట్టు సాధిస్తే ఎమ్మెల్యేగా గెలవడం సునాయాసంగా అయితుందని నాగం భావిస్తున్నారంట. ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా నాగం శశిధర్ రెడ్డిని రంగాల్లోకి దింపేందుకు గ్రౌండ్ లెవెల్ లో సెట్ చేస్తున్నారట నాగం.. కౌన్సిలర్ గా గెలుపొందితే మున్సిపల్ చైర్మన్‌గా తన కుమారుని కూర్చోబెట్టడం ఈజీ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారంట.. నాగర్ కర్నూల్ మున్సిపల్ పీఠం చేజిక్కించుకోవడానికే ఈసారి గులాబీ పార్టీ తరపున మున్సిపల్ ఎలక్షన్స్ భారం అంతా నాగం జనార్ధన్ రెడ్డే చూసుకుంటున్నారంట. మర్రి జనార్ధన్‌రెడ్డితో అండర్ స్టాండింగ్‌కు వచ్చిన నాగం. గత అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పోటీ చేశారు.. ఆయన స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.. అనంతరం నియోజకవర్గంలో పర్యటనలు, పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉంటున్నారు.. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల వరకు తన వ్యాపారాలపై దృష్టి పెట్టాలని ఫిక్స్ అయ్యారంట.. ఆ క్రమంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున అభ్యర్థులను దింపేందుకు నాగం ,మర్రి ఇద్దరు ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారంటున్నారు. నాగర్ కర్నూల్ లో ఉన్న 24 వార్డులో సగం టికెట్ల మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరులకు , సగం నాగం జనార్ధన్ రెడ్డి అనుచరులకు ఇచ్చేలా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారం

# సికింద్రాబాద్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



సికింద్రాబాద్. కేటీఆర్ జన్మదిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన ప్రజల హృదయాల నుండి కేటీఆర్ ను దూరం చేయలేరని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బన్సీలాల్ పేట్ సెయింట్ ఫిలోమినా పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లు విద్యార్థులకు సైకిళ్ళను, పాఠశాల తరగతి సామాగ్రిని పంపిణీ చేశారు. మున్సిపల్ మంత్రిగా సేవలందించి హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందని అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేటీఆర్ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీలను తొలగించడం సరికాదని ఫ్లెక్సీలను తొలగించాలని తామనుకుంటే గత పది ఏళ్లలో కాంగ్రెస్ జెండా కనబడేది కాదని అన్నారు.

### సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్నప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జూలై 24,:సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి, నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు , నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపరిడెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ కిట్టు అందజేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం చేపట్టి ఎంతో మంది పేదలకు, విద్యార్థులకు, సహాయం చేయగా, ఈ సారి వినూత్నంగా కేసీఆర్ కిట్టు రాజన్న సిరిసిల్ల నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గంగిపెల్లి రాజశేఖర్–కవిత దంపతులకు గత నెలల క్రితం జన్మించగా,కేటీఆర్ మీద అభిమానంతో వారి కుమారునికి కేటీఆర్ అని నామకరణం చేసారు.

# కమాన్ పూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు..!

కమాన్ పూర్, కమాన్ పూర్ లో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం బీ ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని సాగిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడైనా కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ లు పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, నాయకులు పెండ్లి నారాయణ యాదవ్, బైరి అంజయ్య గౌడ్, పంతకాని రవి, అనవేన భూమయ్య, కొలిపాక శంకర్, ముకీద్, కొయ్యడ కుమార్ యాదవ్, ఎలాబోయిన రామ్మూర్తి, చొప్పరి శ్రీనివాస్, గుర్రం శంకర్, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# దేవ దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం



## -నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

శ్రావణ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం శుక్రవారంతో ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు , విశిష్ట పండుగలు రానున్నాయి.సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటిది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు , శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధరకాల పూజలు , వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. శివారాధనకు ఎంతో విశిష్టత: శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివపూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.సోమవారాల్లో శివుడి ప్రీత్యార్థం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా , అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులని ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు. మంగళ గౌరీ వ్రతం: శ్రావణ మాసంలో అన్ని మంగళవారాల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారదుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్యాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. వరలక్ష్మీ వ్రతం : శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పఠించాలి. శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే అని పటిస్తూ కంకణం చేతికి కట్టుకోవాలి. అలాగే మంత్రాలను పటిస్తూనే ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం , మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి. శ్రావణ మాసంలోని విశిష్టతలు..శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. శుక్ల పక్ష పౌర్ణమి: శ్రావణపౌర్ణమి , రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర , సోదరీ సంబంధానికి సూచికగా రక్షాబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవీత్రధారణ , వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు.కృష్ణపాడ్యమి , హయగ్రీవ జయంతి , కృష్ణపక్ష విదియ , రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి , పొలాల అమావాస్య , గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్

హైదరాబాద్, జూలై 24, డాలర్ డ్రీమ్ ఎంతో మంది భారతీయులను అమెరికా బాట పట్టించింది. లక్షల మంది ప్రస్తుతం అమెరికాలో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు. ఆరు నెలల క్రితం వరకు వీరి జీవితం సాఫీగా సాగిపోతూ వచ్చింది. కానీ, డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడైతే అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టాడో.. మరుక్షణం నుంచి అమెరికాలో ఉంటున్న భారతీయులతోపాటు విదేశీయులకు ఇబ్బందులు మొదలయ్యాయి. అక్రమంగా ఉంటున్నారని వేల మందిని గుర్తించి స్వదేశాలకు పంపించింది. వీసాలపై ఆంక్షలు పెట్టింది. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించింది. పాలస్తీనాకు మద్దతు తెలిపేవారి వీసాలు రద్దు చేసింది. మొత్తంగా ట్రంప్ రాక.. అమెరికాలోని విదేశీయుల డాలర్ కలను చెరిపేస్తోంది. తాజాగా హెచ్?1బీ వీసాల ఎక్స్‌టెన్షన్ కోసం కూడా పడరాని పాట్లు పడుతున్నారు. యూఎస్‌సీఐఎస్ నిబంధనల ప్రకారం.. 240 రోజుల తర్వాత హెచ్?1బీ వీసా అనుమతి ఆగిపోతుంది. ఇది కార్మికులను ఆర్థిక, మానసిక ఒత్తిడిలోకి నెట్టింది.హెచ్?1బీ వీసా గరిష్టంగా ఆరేళ్లు చెల్లుబాటవుతు8ంది. అయితే పీఈఆర్‌ఎం అప్లికేషన్ ఏడాదిగా పెండింగ్‌లో ఉంటే ఆ ఉద్యోగులు ఎక్స్‌టెన్షన్‌కు అర్హులవుతారు. కానీ ఎక్స్‌టెన్షన్ దరఖాస్తు సమర్పించిన తర్వాత 240 రోజుల తర్వాత యూఎస్‌సీఐఎస్ నిబంధనల ప్రకారం.. పని చేయడం ఆపేయాలి. అయితే దేశంలో ఉండొచ్చు. ఈ నిబంధన కార్మికులకు ఇబ్బందిగా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులు మొదలవుతున్నాయి. రెన్యూవల్‌లో జాప్యం, స్పష్టత లేకపోవడం ఖాళీగా ఉండేని పరిస్థితి తీసుకొస్తుంది. ఆదాయం లేక నష్టపోవడమే కాకుండా మానసిక ఒత్తిడితో పోరాడుతున్నారు. అమెరికాలో స్థిరపడి, పన్నులు చెల్లిస్తూ, చట్టాలను పాటిసూ్తా జీవనం సాగిస్తున్నప్పటికీ ఖాళీగా ఉండడం కెరీర్‌ను స్తంభింపజేస్తుంది.వీసా రెన్యువల్‌కు అనుమతి పొంది 365 రోజులు దాటిన తర్వాత ఐ?140 దరఖాస్తు కార్మికులు ప్రీమియం ప్రాసెసింగ్ ద్వారా వేగంగా ఎక్స్‌టెన్షన్ పొందే అవకాశం ఉంటుంది. కానీ, ఈ సమయంలోనూ పనిలేకుండా ఉండాల్సిందే. ఇది ఆర్థికంగా ప్రీమియం ప్రాసెసింగ్ అందుబాటులోకి వచ్చే వరకు ఎటువంటి ఉపశమనం లేదు. ప్రయాణం చేయవద్దు, పని చేయవద్దు, ఎటువంటి రిస్క్ తీసుకోవద్దు. గ్రేస్ పీరియడ్ లేకపోవడం కార్మికులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తోంది.

# రాజాసింగ్ రిటర్న్



హైదరాబాద్ జూలై 24, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు.మరొక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమిఓంచకుందని చెబుతున్నారు.దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి.రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

# వామ్మో... బెంగళూరు..

## 4 బీహెచ్కే రెంట్ 2.3 లక్షలు, అడ్వాన్స్ 23 లక్షలట....

బెంగళూరు, జూలై 24,ఐటి ఉద్యోగం ఎక్కడ వచ్చినా చెయ్. చివరికి పాకిస్తాన్లో వచ్చిన చేసేయ్. పొరపాటున కూడా బెంగళూరులో వస్తే మాత్రం చేయకు. తక్కువలో తక్కువ ప్యాకేజీ కోటి వరకు ఉంటేనే ఓకే. అంతకంటే తక్కువ ఉంటే మాత్రంఆస్తులు అమ్ముకోవాల్సిందే. అక్కడి అద్దెలు హద్దులు దాటిపోయాయి. న్యూయార్క్ పనికిరాదు. సింగపూర్ లెక్కలోకి రాదు. దుబాయ్ పరిశీలనలోకి రాదు. లండన్ కూడా ఈ జాబితాలో నిలబడదు" సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం సోషల్ మీడియాను ఊపేసిన పోస్ట్ ఇది. ఇప్పుడు ఆ పోస్టును మళ్ళీ రీ పోస్ట్ చేయాలి. అంతేకాదు న్యూయార్కు, సింగపూర్, దుబాయ్, లండన్ కాకుండా ఖరీదైన నగరాల పేర్లను ఇందులో చేర్చాలి. ఎందుకంటే బెంగళూరులో అలా ఉంది పరిస్థితి.బెంగళూరు దేశ ఐటి రాజధానిగా పేరుపొందింది. ఎప్పుడైతే ఐటి పరిశ్రమలు ఇక్కడికి వచ్చాయో.. బెంగళూరు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఆకాశాన్ని తాకే భవంతులు నిర్మితమయ్యాయి. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు లెక్కకు మిక్కిలిగా ఏర్పాటయ్యాయి. ఇక లివింగ్ హాస్టల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతటి స్థాయిలో అభివృద్ధి చెందిన బెంగళూరు.. ఇంటి అద్దెల విషయంలోనూ ప్రపంచ దేశాలతో పోటీపడుతోంది. కొన్ని సందర్భాల్లో ఆదేశాలను కూడా వెనక్కి నడుతోంది. చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ.. ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే బెంగళూరులో ఇంటి అద్దెలు తారస్థాయిని దాటిపోయాయి. అంతకుమించి అనే రేంజ్ ను కూడా అధిగమించాయి. ఐటీ పరిశ్రమలో జీతాలు ఎక్కువగా ఉండడం.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ స్థిరపడటం.. పైగా అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో చాలామంది గృహ యజమానులు అద్దెలను అమాంతం పెంచారు. తాజాగా ఓ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమాలలో చేసిన ఒక పోస్ట్ బెంగళూరులో ఉన్న వాస్తవ పరిస్థితిని అర్థం పడుతుంది.ఆ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన సమాచారం ప్రకారం.."బెంగళూరులో ఇంటి యజమానులు అత్యంత దురాశపరులు. వారి స్వార్థానికి హద్దు అనేది లేకుండా పోతోంది. ముఖ్యంగా ఇంటి అద్దెలను విపరీతంగా పెంచారు. ఐటీ ఉద్యోగులు అందులో ఉండడం కష్టంగా మారుతోంది. నేటి కాలంలో ఉద్యోగాలు కోల్పోయి.. చాలామంది ఇబ్బంది పడుతున్నప్పటికీ గృహ యజమానులు మాత్రం తమ అత్యాశను వదులుకోవడం లేదు. పైగా ఇంటి రెంట్లు ఘోరంగా పెంచుతున్నారు. కొన్ని సందర్భాల్లో అయితే ఇంటి అద్దెలు చెల్లించడం కంటే అపార్ట్మెంట్లు పెట్టుకోవడం నయం అనిపిస్తోంది. తాజాగా బెంగళూరులో ఓ ప్రాంతంలో 4 బీహెచ్కే రెంట్ నెలకు 2.3 లక్షలు అడిగారు. అదే కాదు సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు చెల్లించాలని అన్నారు. 2.3 లక్షల రెంట్ చాలా ఎక్కువ. పైగా సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు అడగడం నిజంగా హాస్యాస్పదం. ఇది గృహ యజమానుల దురాశకు అద్దంపడుతోంది. ఈ స్థాయిలో అద్దెలు ఎక్కడా ఉండవు. ఇంతటి అధ్యక్షులు చెల్లించి ఎలా బతకాలి. తక్కువలో తక్కువ రెండు కోట్ల ప్యాకేజీ ఉంటే తప్ప బెంగళూరులో బతకడం కష్టం. సింగపూర్, న్యూయార్క్, లండన్, దుబాయ్ ప్రాంతాలలో కూడా ఈ స్థాయిలో అద్దెలు ఉండవని" ఆ వ్యక్తి ఆ సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యానించడం విశేషం. ఆ వ్యక్తి చేసిన పోస్ట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. అంతేకాదు బెంగళూరులో ఉన్న పరిస్థితికి అద్దం పడుతోంది. సోషల్ మీడియాలో రకరకాల విమర్శలు వస్తున్నప్పటికీ.. రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నప్పటికీ బెంగళూరులో ఉన్న గృహ యజమానులు ఏమాత్రం తగ్గడం లేదు.

# లిక్కర్ కేసులో నిందితులకు ఈడీ నోటీసులు

హైదరాబాద్, జూలై 24, ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి సహా 12 మందిని అరెస్ట్ చేసిన సిట్ విచారణ జరుపుతోంది. తాజాగా శర్వాణీ డిస్టిల్లరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు జారీచేసింది. ఈనెల 28వ తేదీన ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. లిక్కర్ స్కాం కేసులో ఖఓం చట్టం కింద ఇప్పటికే కేసు నమోదు చేసింది ఈడీ. లిక్కర్ స్కాంలో కొల్లగొట్టిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణలున్నాయి.2019–2024 మధ్య శర్వాణి అల్కా బ్రూ ప్రైవేట్ లిమిటెడ్ కు మద్యం సరఫరా చేసిందనీ, 894 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందని సిట్ మొన్నీమధ్య తన చార్జిషీట్‌లో తెలిపింది.

ఆంధ్రా గోల్డ్ విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాండీ, అరిస్టోక్రాట్ ప్రీమియమ్ విస్కీ బ్రాండ్ల పేరుతో మద్యం ఉత్పత్తి చేసిందని సిట్ తెలిపింది. ఈ సంస్థ మద్యం సిండికేట్‌కు 133 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చిందని సిట్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో శర్వాణి సంస్థ డైరెక్టర్ చంద్రరెడ్డి ఈఢీ నోటీసులు ఇచ్చింది.ఇదిలా ఉంటే లిక్కర్ స్కాం కేసులో నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది సిట్. విదేశాలకు పారిపోయిన వారిని ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపట్టింది. అవసరమైతే ఇంటర్‌పోల్ సహకారం తీసుకునే యోచనలో ఉంది సిట్. కేసులో కీలకమైన 12 మంది అరెస్టు అయ్యారు. మిగతా 9 మంది విదేశాలకు పరారైనట్లు సిట్ గుర్తించింది. కేసు నమోదుతో 9 మంది కీలక నిందితులు విదేశాలకు పరారయ్యారు. లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రైవేట్ వసూళ్ల నెట్‌వర్క్‌లో 9 మంది కీలక నిందితులుగా ఛార్జిషీట్‌లో పేర్కొంది సిట్

# సిటీలో ట్రాఫిక్..కష్టాలు

## కిలోమీటరకు అరగంట సమయం

హైదరాబాద్, జూలై 24, తెలంగాణలో గత నాలుగు, ఐదు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి భారీగా వరద నీరు ప్రవహిస్తుండడంతో బయట అడుగుపెట్టేందుకు జనాలు అవస్థలు పడుతున్నారు. సాయంత్రం కాగానే వర్షం దంచికొడుతుండడంతో ఉద్యోగులు ఇంటికి వెళ్లేందుకు పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. ఓవైపు వర్షం.. మరోవైపు ట్రాపిక్ తో భాగ్యనగర వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ఉప్పల్, బేగంపేట, సికింద్రాబాద్, మెట్టుగూడ, పంజాగుట్ట, ముషీరాబాద్, తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి భారీ వరద నీరు చేరుకుంది. ఈ రోజు కూడా బేగంపేట, ప్యారడైజ్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. సికింద్రాబాద్ ప్యాట్నీ నుంచి పంజాగుట్ట వరకు



వెళ్లే ఫై ఓవర్ల మీద భారీ ట్రాఫిక్ ఏర్పడింది.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా.. ట్రాఫిక్ ముందుకు కదలడం లేదు. ట్రాఫిక్ లో అంబులెన్సులు కూడా చిక్కుకుపోయాయి. దీంతో.. ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఇలా నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తంది. సికింద్రాబాద్ నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ వరకు భారీ ట్రాఫిక్ ఏర్పడింది. వర్ష కారణంగా రోడ్లపైకి వచ్చిన వరద నీరుతో ఈ సమస్య ఏర్పడుతోంది. కిలో మీటర్ ప్రయాణం చేసేందుకు అరగంట సమయం పడుతుందంటే.. ట్రాఫిక్ సమస్య ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐదు కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే గంట నుంచి గంటన్నరకు పైగా సమయం పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు భారీ వర్షం, మరో వైపు ట్రాఫిక్ జామ్ తో భాగ్యనగర ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

# మేడారంలో ఏం జరుగుతోంది...

వరంగల్, జూలై 24, సరిగ్గా ఏడాది క్రితం తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ప్రకృతి ఒక్కసారిగా పడగ విప్పింది. మేడారంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో హోరుమని గాలులు వచ్చాయి. చూస్తుండగానే వందలాది వృక్షాలు నేలకు కూలిపోయాయి. వర్షాలు విపరీతంగా కురిసాయి. తద్వారా మేడారం పరిసర ప్రాంతాలన్నీ ధ్వంసం అయ్యాయి. ఈ వర్షాన్ని, హోరుగాలిని మర్చిపోకముందే భూకంపం వచ్చింది. భూకంఓతాకిడికి మేడారం సమ్మక్క, సారక్క గద్దెలు ఊగిపోయాయి. ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినాప్పటికీ.. ఆస్తి నష్టం సంభవించకపోయినప్పటికీ భూకంపం మాత్రం ప్రజలను భయకంపితులను చేసింది.మేడారం సంఘటన యాదృచ్ఛికంగా జరిగిందా.. ఇంకా ఏదైనా దాని వెనక ఉందా.. అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లభించలేదు. మేడారం ఘటన అలా ఉండగానే ఈ సంవత్సరం వర్షాకాలంలో ఇప్పటివరకు దేశంలో అలాంటి ఘటనలు కొన్ని ప్రాంతాలలో చోటుచేసుకున్నాయి. గడచిన నాలుగు నెలల్లో మనదేశంలో పలు ప్రాంతాలలో ప్రకృతి ఒకసారిగా తన ఉగ్రరూపాన్ని చూపించింది.. బీభత్సమైన గాలులు.. అదే స్థాయి వర్షాలతో ఆ ప్రాంతాలను అతాలకు తలం చేసింది. దాదాపు ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 16 వరకు దేశంలో పలు ప్రాంతాలలో చోటుచేసుకున్న భారీ వర్షాల వల్ల ఏకంగా 1297 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.ప్రకృతి విపత్తుల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా 258 మంది చనిపోయారు. హిమాచల్ ప్రదేశ్ లో 171 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. మధ్యప్రదేశ్లో 148 మంది, బీహార్ రాష్ట్రంలో 101 మరణాలు చోటుచేసుకున్నాయి.. ఇక పశువులయితే దాదాపు 51 699 చనిపోయాయి.. 92,663 గృహాలు దెబ్బతిన్నాయి. దాదాపు 154, 394 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్న ప్రాంతాలలో అటవీ విధ్వంసం ఇష్టారాజ్యంగా సాగిపోతోంది. రోడ్లు, ప్రాజెక్టులు, ఇలా రకరకాల వాటి పేరుతో ఆ ప్రాంతాలలో ఉన్న అడవులను ధ్వంసం చేస్తున్నారు.. దీంతో జీవవైవిధ్యం క్రమంగా అదుపుతప్పుతోంది. దీంతో ఆ ప్రాంతాలలో ప్రకృతి విపత్తులు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాలలో వర్షాలు, భీకరమైన గాలులు మాత్రమే కాదు భూకంపాలు కూడా వచ్చే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.." ఈ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఇక్కడ పచ్చటి అడువులు ఉండేవి. ఇప్పుడు అవి మాయమయ్యాయి. జంతువులు కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. దీంతో బయోడైవర్సటీ మొత్తం సర్వనాశనమైంది. అందువల్లే ఈ ప్రాంతాలు ప్రకృతి నుంచి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి.

# సరైన భోజనం లేదని విద్యార్థుల ఆందోళన

పెద్దపల్లి ,మంథని అంబేద్కర్ కూడలిలో ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు ఆందోళనకు దిగారు. వార్డెన్ తీరు నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సకాలంలో సరైన భోజనం పెట్టడం లేదని ఆరోపించారు.

వార్డెన్ పట్టించుకోకపోవడంతో ఖాళీ కడుపులతో విద్యాభ్యాసం చేయాల్సి వస్తుందని ఆందోళన చేసారు. సమయానికి పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళలేకపోతున్నామని అన్నారు. పోలీసులు విద్యార్థులను సముదాయించడంతో అందోళన సద్దుమణిగింది.

# ఎమ్మెల్యేలు చెప్పింది వినాలి వీరమల్లు

కాకినాడ, జూలై 24, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం ఇరవై మంది ఎమ్మెల్యేలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు. జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కూడా సహకరించడం లేదు. టీడీపీ నేతలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రోటోకాల్ పాటించకుండానే కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో జనసేన ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోవడం లేదని కొందరు అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలసి కూర్చుని మాట్లాడితేనే ఈ సమస్యకు తెరపడుతుందని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. పవన్ కల్యాణ్ విజయం సాధించిన పిఠాపురం నియోజకవర్గం మినహాయించి మిగిలిన ఇరవై జిల్లాల్లో కూటమి పార్టీలోని నేతలు జనసేన ఎమ్మెల్యేలకు సహకరించడం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే వర్మ తన వర్గాన్ని ప్రత్యేకంగా చూస్తున్నారు. అక్కడ కూడా జనసేన, టీడీపీకి పడటం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మిగిలిన నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఆలోచించాలని కోరుతున్నారు. నాగబాబుతో పాటు ఇతర నేతలు అక్కడకు వెళ్లినప్పుడు టీడీపీ కార్యకర్తలు చేసే నినాదాలు ఎలా ఉంటాయో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇక తాజాగా తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. వివాదాల విషయంలో మాట్లాడాలి అంటే తాను డైరెక్ట్ గానే మాట్లాడతానని, అసలు ఇరవై ఒక్క జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసా? అని బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కామెంట్స్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాన్ని తాకాయి. అందర్నీ ఒకచోట కూర్చోబెట్టి చర్చ పెడితే డి అప్పుడు తెలుస్తుంది తమ బాధ ఏంటో అని ఆయన అన్నారు. కలసి ఉంటే అందరికీ మంచిదని, లేదంటే.. వచ్చే ఐదేళ్లు అందరూ అడుక్కోవాల్సి వస్తుందని కూడా బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన హెచ్చరికలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. కూటమి ధర్మం ప్రకారం అన్ని పార్టీలకు సమాన హక్కులు ఉండాలని కోరారు.మరొక వైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం ఆగస్టు నెల నుంచి పార్టీ పటిష్టతపై దృష్టి పెడతానని తెలిపారు. పవన్ కల్యాణ్ మాత్రం కూటమిలోని మూడు పార్టీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు సమన్వయంతో పనిచేస్తే సరిపోదని, కింది స్థాయిలో సమన్వయం ఉండాలని జనసేన ఎమ్మెల్యేలు కోరుతున్నారు. నియోజకవర్గాల్లో తమ పరిస్థితిని తెలుసుకుంటే పవన్ కల్యాణ్ అలా మాట్లాడరని అంటున్నారు. మొత్తం మీద త్వరలోనే జనసేన ఎమ్మెల్యేలు పవన్ కల్యాణ్ కు తమ పరిస్థితులు వివరించి కూటమిలో పార్టీల సమన్వయానికి కృషి చేయాలని కోరేందుకు సిద్ధమయినట్లు సమాచారం. ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవిషయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపారు. అయితే ఒక విషయం మాత్రం పవన్ కల్యాణ్ చెప్పారు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వవల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్నకల్యాణ్ ఆగస్టులో పదవుల విస్తరణపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. పవన్ కల్యాణ్ తాజా వ్యాఖ్యలు వింటే నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజికవర్గానికి పదవులను పంచుతున్నారన్న అపప్రధను తాను ఎదుర్కొనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో ఆలోచిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ భయపడుతున్నట్లు తెలిసింది.... అందుకే చంద్రబాబు నాయుడు నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని మీడియా సమావేశంలో ప్రకటించి ఇన్ని నెలలు అవుతున్నా జనసేనాని వెనక్కు తగ్గినట్లు తెలిసింది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున పార్టీకి అదనంగా లభించే రాజకీయ ప్రయోజనం కూడా ఏమీ లేదని కూడా అంటున్నారు. ఎందుకంటే నాగబాబు కూడా ఫుల్ టైం పొలిటీషియన్ కాదు. ఏపీలో స్థిర నివాసం ఉండరు. ఇవన్నీ ఆలోచించి ఆయనకు ఇవ్వడం కంటే మరొక వ్యక్తికి పదవి ఇస్తే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు కనపడుతుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినా యాక్టివ్ గా లేకపోయినా, సరిగా పనితీరు కనపర్చకపోయినా తాను మాట పడాల్సి వస్తుందేమోనని వెనక్కు తగ్గినట్లు కనపడుతుంది. మొత్తం మీద ఏపీ కేబినెట్ లో ఖాళీగా ఉన్న ఒక్క పోస్టు వచ్చే నెలలో భర్తీ అవుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## జిల్లాల పేర్ల మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ

విజయవాడ, జూలై 24,ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పేర్ల మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు అయింది. సభ్యులుగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, జనార్ధన్‌రెడ్డి, రామానాయుడు, నాదెండ్ల, సత్యకుమార్ ఉంటారు. ప్రజల విజ్ఞప్తులపై సమగ్ర అధ్యయనం చేసి కమిటీ నివేదిక సమర్పిస్తుంది. సబ్‌కమిటీ నివేదిక ఆధారంగా జిల్లాల మార్పుపై నిర్ణయం తీసుకుంది. ప్రాంతీయ హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని సబ్ కమిటీకి ప్రభుత్వం సూచించింది.జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్ల మార్పు , సరిహద్దుల సవరణలపై ప్రజల నుండి సూచనలు, విజ్ఞప్తులను కమిటీ సేకరిస్తుంది. ప్రజల అభిప్రాయాలను, చారిత్రక, సాంస్కృతిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర అధ్యయనం చేస్తుంది. అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి కమిటీ సమర్పిస్తుంది. ప్రభుత్వం సూచించినట్లు, ప్రాంతీయ గుర్తింపు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి సిఫారసులు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా పునర్విభజన చేసింది. ఈ జిల్లాల పేర్లు, సరిహద్దులు కొన్ని వివాదాస్పదంగా మారాయి. కొన్ని జిల్లాల పేర్లు, మండలాల సరిహద్దులపై స్థానికుల నుండి అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకంగా, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాల పేర్లు, సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలించి, నిర్ణయాలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. కమిటీ నిర్దిష్ట సమయంలో నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోనున్నారు. కమిటీ ప్రజల నుండి సేకరించిన సూచనలు, అధ్యయనాల ఆధారంగా నివేదిక సిద్ధం చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై తుది నిర్ణయం తీసుకుంటుంది. నిర్ణయం తీసుకునే ముందు, ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించడం, చర్చిస్తారు. ఈ చర్యను ప్రజాభిప్రాయాన్ని గౌరవించే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

## కొలికపూడి యూ టర్న్

విజయవాడ, జూలై 24,రాజకీయాలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే అవి రాజకీయాలు కావు.. అప్పటిదాకా పరస్పర విమర్శలు చేసుకున్న వారు కలిసిపోతారు. అప్పటిదాకా కలిసి ఉన్న నాయకులు విడిపోతారు.. అందువల్లే రాజకీయాలను ఎవరూ స్పష్టంగా అంచనా వేయలేరు. ఇలానే జరుగుతుందని చెప్పలేరు. ఇందుకు ఉదాహరణే ఇది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం గత ప్రభుత్వ తప్పులను వెలికి తీసే పనుల్లో కూటమి ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగానే అక్రమాలకు పాల్పడ్డారంటూ కొంతమంది నేతలను కూటమి ప్రభుత్వం అరెస్టు చేయించింది.. అందులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు ఒకరు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. అయితే లిక్కర్ కుంభకోణంలో ఆయన ప్రధాన పాత్రధారి అని.. వేల కోట్లను వేరే వైపు మళ్ళించారని ఆరోపిస్తూ ప్రత్యేక దర్యాప్తు బృందం అభియోగాలు నమోదు చేసింది.. దీనికోసం బలమైన సాక్షాలను.. బలమైన ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టింది. న్యాయమూర్తి అనుమతితో ఆయనను రిమాండ్ కు తరలించింది. ప్రస్తుతం మిధున్ రెడ్డి రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆయనను పరామర్శించడానికి తండ్రి రామచంద్ర రెడ్డి రాజమండ్రి వచ్చారు. రామచంద్ర రెడ్డి రాజమండ్రి విమానాశ్రయంలో ఉండగా ఆయనను టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తోంది. కొలికపూడి శ్రీనివాసరావు ఏం మాట్లాడారు? దానికి రామచంద్రారెడ్డి ఏం చెప్పారు? అసలు వీరిద్దరికి మాట్లాడుకోవాల్సిన అవసరం ఏం వచ్చింది? కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ మారుతున్నారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో చక్కర్లు కొడుతున్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కొలికపూడి శ్రీనివాసరావు వివాదాస్పద పనులు చేస్తున్నారు. వివాదాలు కు కేంద్ర బిందువుగా మారారు. దీంతో ఆయనపై టిడిపి అధిష్టానం ఆ గ్రహంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. గతంలో కొలికపూడి శ్రీనివాసరావు టిడిపి ఆస్థాన మీడియాలో కనిపించేవారు. ఆయన విశ్లేషకుడిగా దర్శనమిచ్చేవారు.



ఎప్పుడైతే టిడిపి అధిష్టానం ఆయన మీద ఆగ్రహం గా ఉందో.. అప్పటినుంచి శ్రీనివాసరావును టిడిపి ఆస్థాన మీడియా పక్కన పెట్టింది. మరోవైపు ఆయనపై వ్యతిరేకంగా కథనాలను ప్రచురిస్తోంది. ప్రసారం కూడా చేయిస్తోంది. ఇదే నేపథ్యంలో వైసీపీకి అనుకూలంగా ఉండే మీడియా శ్రీనివాసరావుకు పాజిటివ్ వార్తలు రాస్తూ ఉండడం విశేషం. అయితే అప్పట్లోనే శ్రీనివాసరావు వ్యవహార శైలి వేరే విధంగా ఉండడంతో ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని వార్తలు వినిపించాయి. అయితే ఆ తర్వాత అలాంటిది ఏవీ లేదని సంకేతాలు ఇవ్వడంతో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి శ్రీనివాసరావు నియోజకవర్గంలో అనేక వివాదాస్పద పనులకు పాల్పడ్డారు. ఒక అధికారి విషయంలో ఆయన అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై అధిష్టానం ఆయన నుంచి వివరణ కోరినట్టు వార్తలు వినిపించాయి.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ శ్రీనివాసరావ్ విషయంలో టిడిపి అధిష్టానం కాస్త మెత్తబడినట్టు సమాచారం.. మళ్లీ ఇన్ని రోజులకు శ్రీనివాసరావు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఏకంగా వైసిపిలో కీలక నాయకుడిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. పైగా పెద్దిరెడ్డి మిథన్ రెడ్డి జైల్లో ఉండడం.. కూటమి ప్రభుత్వం రామచంద్ర రెడ్డి పై ఆగ్రహంగా ఉన్న ప్రస్తుత తరుణంలోనే కొలికపూడి శ్రీనివాసరావు ఆయనను కలవడం విశేషం.. అయితే టిడిపి అధిష్టానం ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు పార్టీ మారతారని చర్చ నడుస్తోంది. అందువల్లే రామచంద్ర రెడ్డి తో మంతనాలు జరుపుతున్నారని.. జగన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఫ్యాన్ కండువా కప్పుకోవడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంతవరకు శ్రీనివాసరావు వర్గీయులు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కొద్దిరోజులుగా వారు మౌనంగానే ఉంటున్నారు. మరోవైపు శ్రీనివాసరావు స్థానికంగా ఉన్న టిడిపి క్యాడర్ కు దూరంగా ఉంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే శ్రీనివాసరావు పార్టీ మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## విశాఖకు 20 వేలకోట్లు పెట్టుబడులు

విశాఖపట్టణం,జూలై 24, విశాఖపట్నం యువతకు పండుగలాంటి వార్త! టీసీఎస్, కాగ్నిజెంట్ బాటలో మరిన్ని దిగ్గజ సంస్థలు వైజాగ్ గడ్డపై పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. దాదాపు రూ. 20 వేల కోట్ల పెట్టుబడులతో వేలాది ఉద్యోగాలు రానున్నాయి. ఏయే సంస్థలు వస్తున్నాయి? ఎక్కడ పెట్టుబడులు పెట్టనున్నారు? యువతకు ఎలాంటి అవకాశాలు లభించనున్నాయి? విశాఖపట్నం యువతకు ఎగిరి గంతేసే వార్త. సాగర తీరం విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు తరలి రానున్నాయి. విశాఖపట్నంలో టీసీఎస్ , కాగ్నిజెంట్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే లులు గ్రూప్ కూడా విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టనుంది. తాజాగా మరికొన్ని సంస్థలు వైజాగ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాగా.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం లభించింది. రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో నాలుగు సంస్థలు ముందుకు రాగా.. ఆ ప్రతిపాదనలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది.సిఫీ, సత్వా, ఏఎన్ఎస్ఆర్, బివిఎం సంస్థలు రాష్ట్రంలో రూ. 20,216 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం చెప్తోంది. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో సుమారుగా రూ. 16 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ. 1,466 కోట్ల పెట్టనుండగా.. దీని ద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. ఇక రెండో దశలో రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడులతో 400 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. సిఫీ టెక్నాలజీస్.. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ దశల వారీగా ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.మధురవాడలో సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 1,500 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 25,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధిలో ఈ సంస్థకు అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది.ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం.. విశాఖపట్నంలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయి రెసిడెన్సెస్ వంటివి ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధురవాడలో వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుండగా.. 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు.. డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో అనుభవం ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది.మరోవైపు కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ. 5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు ఏపీకి రానున్నాయి. అలాగే 5,56,568 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని ప్రభుత్వం వెల్లడించింది.

## తిరుమలలో దర్శన కష్టాలు

తిరుమల, జూలై 24, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవుల అనంతరం కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. సోమవారం నాడు 77,481 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో 30,612 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా రూ. 3.96 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయ ప్రాంగణంలోని అన్ని కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 18 గంటల నుంచి 20 గంటల వరకు సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూలైన్లలో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి



సేవకులు అన్నప్రసాదం, అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ముఖ్యంగా టోకెన్ల జారీ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని భావించింది. త్వరితగతిన శ్రీవారి దర్శన టికెట్లు దారి చేయడానికి వీలుగా తిరుమలలో కొత్తగా దర్శనం టికెట్ల కేంద్రం ఏర్పాటు చేసింది. దీని నిర్మాణం కోసం టీటీడీ 60 లక్షల రూపాయలను ఖర్చు చేసింది. తిరుమల అన్నమయ్య భవనం ఎదురుగా నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు దీనిని ప్రారంభించారు. భక్తుల కోసం ఈ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.మరోవైపు తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి.. సిఫారసు లేఖలతో గదులు ఇవ్వడం ఇకపై కుదరదు. టీటీడీ ఈ విధానాన్ని రద్దు చేసింది. ఈ స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లకు సంబంధించి భక్తులు తిరుపతిలోని విష్ణు నివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్ లలో పొందుతారు. వీరు నేరుగా దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే చాలామంది సిఫారసు లేఖలతో గదులు పొందుతున్నారు. ఇది మిగతా భక్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. అందుకే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం 300 రూపాయల టికెట్లు ఉన్న సుదూర ప్రాంత భక్తులకు మాత్రమే సిఫారసు లేఖలపై గదులు ఇస్తారు. అయితే శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులు రెండు మూడు గదులు తీసుకుంటున్నారు అన్న ఫిర్యాదులు ఉన్నాయి. అందుకే ఇప్పుడు కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి మాత్రమే గదులు కేటాయించనున్నారు.

## 8 మంది మంత్రులకు చెక్

విజయవాడ, జూలై 24, మంత్రివర్గ విస్తరణ పైగత కొద్ది రోజులుగా అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా మరింత ఎక్కువయ్యాయి. మంత్రివర్గ ప్రక్షాళన ఖాయమని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు పూర్తవుతోంది. మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు మదింపు జరుగుతోంది. పలువురు మంత్రులను హెచ్చరిస్తూ సీఎం ఎప్పటికప్పుడు పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. అయినా సరే చాలామంది తీరులో మార్పు రావడం లేదు. ఈ తరుణంలో మంత్రివర్గ ప్రక్షాళనకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఓటమి వర్గాల్లో మంత్రివర్గ విస్తరణ పై చర్చ సాగుతోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా? మరికొంత సమయం వేచి చూస్తారా? అన్న చర్చ కూడా సాగింది. అయితే ఏపీ మంత్రివర్గ ప్రక్షాళనకు సంబంధించి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు ప్రచారం ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ మంత్రివర్గంలో 24 మంది మంత్రులు ఉన్నారు. జనసేననుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అయితే చాలామంది మంత్రుల విషయంలో సీఎం అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. క్యాబినెట్లో మంత్రులుగా ఉన్న పదిమంది తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వారే. అయితే వారి ఎంపిక సమయంలోనే కీలక సూచనలు చేశారు. అత్యవసరం అయితే మంత్రివర్గ విస్తరణ చేపడతామని.. ఆ సమయంలో పదవులు వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు. అందుకే ఇప్పుడు ఎనిమిది మంది మంత్రులకు ఉద్వాసన పలుకుతారని తాజాగా ప్రచారం ప్రారంభం అయ్యింది.మరోవైపు మెగా బ్రదర్ నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ నిర్ణయమే ఫైనల్. మరోవైపు ఇప్పుడున్న మంత్రి పదవికి తోడు మరో పదవి బిజెపి కి కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. ఒకవైపు మిత్రపక్షాలకు ప్రాధాన్యం పెంచుతూ.. పార్టీలో సీనియర్లను క్యాబినెట్లోకి తీసుకోవాలని

### సీనియర్లుకు అవకాశం

చంద్రబాబు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15లోగా ప్రక్షాళన ఉంటుందని సమాచారం. అదే జరిగితే టిడిపిలో సీనియర్లు ఎవరెవరికి మంత్రి పదవులు దక్కుతాయి? బిజెపిలో ఛాన్స్ ఎవరికి అనే చర్చ ప్రారంభం అయింది.మరోవైపు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును( మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే రఘురామ కృష్ణంరాజు స్థానంలో సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని డిప్యూటీ స్పీకర్ చేస్తారని సమాచారం. జనసేన నుంచి మంత్రిగా ఉన్న కందుల దుర్గేష్ ను తప్పించి కొణతాల రామకృష్ణకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు మంత్రులను తప్పించడం ఖాయమని తెలుస్తోంది. అదే జరిగితే పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, కళా వెంకట్రావుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గోదావరి జిల్లాలకు చెందిన వాసంశెట్టి సుభాష్ ను తప్పించే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నెల్లూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిని తప్పించి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని క్యాబినెట్ లోకి తీసుకుంటారని సమాచారం.రాయలసీమ నుంచి సైతం చేర్పులు మార్పులు ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఓ మంత్రిని తప్పించి ఆ స్థానంలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఇక కృష్ణాజిల్లా నుంచి ఒక మంత్రిపై వేటు వేస్తారని తెలుస్తోంది. అయితే సామాజిక, ప్రాంతీయ సమీకరణలకు అనుగుణంగా తుది నిర్ణయాలు జరగనున్నాయి. అన్ని సమీకరణలను ప్రామాణికంగా తీసుకుని చేర్పులు మార్పులు ఉంటాయని సమాచారం. అయితే ఒకేసారి ఎనిమిది మంది మంత్రులను తప్పించడం పెను సంచలనమే.

## దాచేపల్లి లో సిపిఐ మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ

దాచేపల్లి, జూలై 24 :ఆగస్టు 7, 8 తేదీలలో నియోజకవర్గ కేంద్రమైన వినుకొండలో జరిగే సిపిఐ పల్నాడు జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణరెడ్డి అన్నారు. గురువారం నారాయణపురం లోని సిపిఐ మండల కార్యాలయంలో జిల్లా మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 7న జరిగే ప్రదర్శన బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శులు ఎస్ కె హుస్సేన్, కాసా రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు ఈ మహాసభలకు గురజాల నియోజకవర్గం నుండి పార్టీ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

# ఉదయాన్నే రాగి జావ తాగితే అంతులేని శక్తి మీ సొంతం!



రాగి (ఫింగర్ మిల్లెట్) అనేది అనేక పోషకాలు కలిగిన ధాన్యం. రాగి జావ అనేది తెలుగునాట ముఖ్యమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిలో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రాగిలో ముఖ్యంగా క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ప్రోటీన్లు, ఆహార ఫైబర్, విటమిన్‌లు (ః1, ః2) లకు సమృద్ధిగా ఉంటాయి. రాగిని జావ రూపంలో తీసుకుంటే, మన శరీరానికి పుష్కల పోషకాలు అందుతాయి. రాగి జావ తాగడం వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు చూద్దాం. 1. ఎముకల బలం రాగిలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. క్యాల్షియం మన ఎముకలకు ముఖ్యమైన మూలకం. కాబట్టి, రాగి జావ పిత్తశూల సమస్యలు, బలహీనమైన ఎముకలు ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులకు ఎముకల బలం కోసం రాగి జావ చాలా మంచిది. 'డీ మార్ట్, స్టార్ బజార్.. ఎందులో ధరలు తక్కువా..!" 2. ఇన్ఫెక్షన్ల నిరోధం రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటోన్యూట్రియెంట్స్ శరీరంలో ప్రమాదకరమైన ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచి, అనేక రకాల ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. 3. జీర్ణశక్తి పెంపు రాగి జావలో ఉండే అధిక ఫైబర్ పదార్థం జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది. రోజూ రాగి జావ తాగడం వలన జీర్ణాశయ సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. 4. డయాబెటిస్ నియంత్రణ రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్తిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు కూడా రాగి జావను చక్కని ఆహారంగా పరిగణించవచ్చు. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "ఏపీలో ఉచిత గ్యాస్ సిలెండర్లు అప్పటి నుంచే-షరతులివే-మంత్రి ప్రకటన..!" 5. బరువు తగ్గడం రాగిలో ఉండే ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన ఆకలి నియంత్రణలో సహాయపడుతుంది. ఇది కడుపు నిండిన భావన కలిగిస్తుండటం వలన, ఎక్కువకాలం ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల, ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి 5 6. రక్తహీనత నివారణ రాగిలో ఐరన్ శాతం ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. గర్భిణీ స్త్రీలు మరియు రక్తహీనతకు గురయ్యే వారు ఈ రాగి జావను తీసుకోవడం ద్వారా ఐరన్ తక్కువతనాన్ని అధిగమించవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 7. చర్మ ఆరోగ్యం రాగిలో ఉండే మెథియోనిన్ అనే ఆమినో ఆమ్లం చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది చర్మానికి కావాల్సిన పోషకాలను అందించి, చర్మం మృదువుగా మరియు ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తుంది. 8. శరీరానికి తక్షణ శక్తి రాగి జావ తాగడం వలన శరీరానికి తక్షణ శక్తి అందుతుంది. రాగిలో గ్లూకోజ్ అందుబాటులో ఉండటం వలన ఇది శరీరానికి త్వరగా జీర్ణమై, శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం తాగినప్పుడు ఇది ఆ రోజంతా శక్తివంతంగా ఉండటానికి సహాయపడుతుంది. 9. హృదయ ఆరోగ్యం రాగి జావలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వలన ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె సమస్యలకు కారణమవుతుంది. రాగి జావ తాగడం వలన హృదయ సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చు. 10. మానసిక ప్రశాంత రాగి జావలో ట్రిప్టోఫాన్ అనే ఎసెన్షియల్ ఆమినో ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది మానసిక ప్రశాంతతను మరియు సంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి, రాగి జావ తరచుగా తీసుకుంటే ఒత్తిడి, మనోవ్యాధులను తగ్గించుకోవచ్చు. తయారుచేసే విధానం రాగి జావను తయారుచేయడం చాలా సులభం. ముందుగా రాగి పిండిని నీటిలో కలిపి, మరిగించడం అవసరం. ఈ మిశ్రమాన్ని బాగా మరిగించాక, చిటికెడు ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవచ్చు. కొందరు దీనిలో పాలు, బాదం పప్పు కూడా కలిపి రుచిగా తీసుకుంటారు. రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. ఇది ఆరోగ్యానికి సహాయపడటమే కాకుండా, శరీరానికి అవసరమైన అనేక పోషకాలను అందిస్తుంది. రాగి వంటి సంప్రదాయ ఆహార పదార్థాలు మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో ముఖ్యమైనవి. ఈ కారణంగా రాగి జావను మన ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగించవచ్చు

# ప్రతి రోజూ జొన్న రొట్టెలు తింటున్నారా?.. అయితే మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!

జొన్నలు లేదా సొర్గమ్ అనేది ఒక పౌష్టిక ధాన్యం, జొన్న రొట్టెలు తెలుగునాట సంప్రదాయ ఆహార పదార్థాలలో ఒకటి. ఇది పూర్వకాలం నుండి మన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంది. జొన్నలలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, మరియు ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండి, శరీరానికి ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తాయి. జొన్న రొట్టెలు రోజూ తినడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. 1. శరీరానికి శక్తి జొన్న రొట్టెలు అధిక పౌష్టిక విలువలను కలిగి ఉంటాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు ఎక్కువగా కలిగి ఉండడం వలన శరీరానికి ఇంధనం అందించి, శక్తిని నిలుపుకొంటాయి. రోజూ ఉదయాన్నే జొన్న రొట్టెలు తినడం వలన శరీరానికి అవసరమైన శక్తిని అందించి, చురుకుదనాన్ని కలిగిస్తాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 2. జీర్ణవ్యవస్థకు మేలు జొన్నలలో అధికంగా ఉండే డైట్ ఫైబర్ జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యలను తగ్గించి, పేగు సంరక్షణను మెరుగుపరుస్తుంది. ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తినడం వలన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. జొన్న రొట్టెలు తీసుకోవడం వలన జీర్ణం సులభంగా జరుగుతుంది. 3. బరువు తగ్గడంలో సహాయం జొన్న రొట్టెలు తినడం వలన బరువు తగ్గేందుకు సహాయపడవచ్చు. వీటిలో ఉండే పీచు (ఫైబర్) మరియు ప్రోటీన్ ఎక్కువ ఉండడం వలన, ఆకలి త్వరగా వేయదు. ఇది చాలా కాలం కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ తగ్గించి, అనవసరమైన కేలరీలను తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు జొన్న రొట్టెలను తమ ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 4. రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ జొన్నల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, కాబట్టి ఈ రొట్టెలు తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. జొన్న రొట్టెలు తినడం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించి, మధుమేహం రాకుండా చూసుకోవచ్చు. "ఏపీలో మద్యం రేట్లు తగ్గలేదా ? రూ.99 క్వార్టర్ బాటిల్ కిక్కెంత ?" 5. హృదయ ఆరోగ్యం జొన్న రొట్టెలు హృదయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇవి గుండె రోగాలను దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి జొన్న రొట్టెలు తినడం మంచిదని సూచించబడింది. 6. రక్తహీనతను తగ్గిస్తుంది జొన్నలు అధికంగా విటమిన్లు, ఖనిజాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా, ఇనుము, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి. ఇవి శరీరంలో రక్తహీనతను (అనీమియా) తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. " కిర్రాక్ ఆర్పీకి జబర్దస్త్ నటుడు కౌంటర్.. రోజాకు మద్దతుగా కామెంట్స్ " 7. ఎముకల బలం



జొన్నల్లో ఉన్న మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. ఎముకల సంబంధిత వ్యాధులు మరియు నాజుకుతనం సమస్యలను తగ్గించడానికి జొన్న రొట్టెలు మంచి ఆహారం. దీన్ని రోజూ తినడం వలన ఎముకలు బలంగా ఉంటాయి, ముఖ్యంగా వృద్ధులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. 8. కాన్సర్ నిరోధకత జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని నిరోధించడంలో సహాయపడతాయి. జొన్నలలో పాలీఫినాల్స్ అనే పదార్థం ఉండి, ఇది శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తగ్గిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ శరీరానికి హాని చేసేవి కాబట్టి, జొన్నలు తీసుకోవడం వలన ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. 9. రోగనిరోధక వ్యవస్థ బలోపేతం జొన్నల్లో ఉండే విటమిన్ సి మరియు ఇతర యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది శరీరంలో వ్యాధి కారకులను ఎదుర్కొనే శక్తిని పెంచుతుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉండటంతో, శరీరం అనేక వ్యాధులను సులభంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటుంది. 10. మానసిక ప్రశాంతత జొన్నల్లో ఉండే ఫైబర్ మరియు ప్రోటీన్లు నెమ్మదిగా జీర్ణమవుతూ, మెదడుకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దీనివల్ల మానసిక ప్రశాంతత కలిగించి, ఉత్కంఠ, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వలన మెదడుకు సరైన ఆహారం అంది, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జొన్న రొట్టెలు మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టిక విలువలను అందించడమే కాకుండా, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం, బరువు తగ్గించడం, గుండె ఆరోగ్యం, ఎముకల బలం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. సంప్రదాయ ఆహారంలో భాగమైన జొన్న రొట్టెలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# పుచ్చ గింజలు పారేస్తున్నారా? ఇవి తెలిస్తే తెచ్చుకుని మరీ తింటారు!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఇటీవల ఆరోగ్యం పైన చాలామందికి అవేర్నెస్ వచ్చింది. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? అనేది తెలుసుకొని మరీ జాగ్రత్త పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు, శరీరానికి అన్ని పోషకాలు అందాలని భావించేవారు కొన్ని రకాల గింజలను తింటే ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. గుమ్మడి గింజలు, పొద్దుతిరుగుడు గింజలు, పుచ్చ గింజలు, ఫ్లాక్స్ సీడ్స్ ఇలా రకరకాల గింజలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తించారు. పుచ్చ గింజల్లో పోషకాలు ఫుల్ ఇక గింజలలో విశేషమైన పోషకాలు ఉన్న పుచ్చగింజలు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది పుచ్చకాయలను తిని పుచ్చగింజలను మాత్రం పారేస్తారు. అయితే పుచ్చగింజల్లో బోలెడు పోషకాలు ఉంటాయని అవి మనకు కావలసిన ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలుసుకోవలసిన అవసరం ఉంది. పుచ్చకాయ గింజల్లో విటమిన్లతో పాటు మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, కాపర్, మాంగనీస్ సమృద్ధిగా ఉంటాయి. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" పుచ్చ గింజలతో గొప్ప ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చగింజలలో ఉండే అమైనో యాసిడ్ లు రక్తనాళాలను వెడల్పు చేసి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. పుచ్చ గింజలు మనకు గుండె జబ్బులు రాకుండా నిరోధిస్తాయి. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. పుచ్చగింజల్లో ఉండే మోనోసాచ్యురేటెడ్, పాలి అన్సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. పుచ్చ గింజలతో పురుషులలో వీర్య కణాల వృద్ధి పుచ్చగింజలలో ఉండే లైకోపీన్ పురుషులలో వీర్యకణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలు స్పెర్మ్ కౌంటును పెంచి, స్పెర్మ్ నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి. పురుషుల సంతాన ఉత్పత్తికి ఇవి ఎంతగానో దోహదం చేస్తుంది. పుచ్చ గింజలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కండరాలు బలోపేతం అవుతాయి. ఇవి కండరాల నొప్పులను గణనీయంగా తగ్గిస్తాయి. పుచ్చ గింజలు మన మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. : ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । బరువు తగ్గేందుకు పుచ్చ గింజలు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడతాయి. మన జ్ఞాపక శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి పుచ్చ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. బరువు తగ్గడానికి కూడా పుచ్చ గింజలు దోహదం చేస్తాయి. పుచ్చగింజలలో లభించే మెగ్నీషియం జీవక్రియకు సంబంధించిన శక్తి ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర పోషించి మన జీవక్రియను మెరుగుపరుస్తుంది. పుచ్చ గింజలలో చాలా తక్కువ క్యాలరీలు ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి పోషకాహారం అని చెప్పాలి.



# ఇంట్లో ఈ మొక్కలుంటే..అందానికి అందం, ఆరోగ్యానికి ఆరోగ్యం

ఇంట్లో పెంచుకునే మొక్కలు అందానికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. కొన్ని మొక్కలు గాలిని శుద్ధి చేస్తాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని మొక్కలు: స్నేక్ ప్లాంట్: ఈ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది చాలా తక్కువ నీరు అవసరమైన మొక్క కాబట్టి, దీనిని పెంచడం చాలా సులభం. అలోవెరా: అలోవెరా మొక్క చర్మ సంరక్షణకు చాలా ఉపయోగపడుతుంది. ఇది గాయాలు మానేయడానికి, చర్మం మంట తగ్గించడానికి సహాయపడుతుంది. తులసి: తులసి మొక్క ఆయుర్వేదంలో చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. "తెలంగాణ ఐఏఎస్ అధికారికి ఏపీలో తొలి పోస్టింగ్-ఎక్కడో తెలుసా ?" స్పైడర్ ప్లాంట్: స్పైడర్ ప్లాంట్ గాలిని శుద్ధి చేయడంతో పాటు, వాతావరణాన్ని తేమగా ఉంచుతుంది. ఇది చాలా తక్కువ కాంతిలో కూడా బాగా పెరుగుతుంది. పీస్ లిల్లీ: పీస్ లిల్లీ మొక్క గాలిలోని బెంజీన్, ఫార్మాల్డిహైడ్, ట్రైక్లోరోఎథిలిన్ వంటి విషపదార్థాలను తొలగించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది నిద్రను ప్రేరేపించడానికి కూడా సహాయపడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలు: మొక్కలను చూడడం, వాటిని తాకడం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది.మొక్కలను పెంచడం ఒక రకమైన కళ. ఇది మనలోని క్రియేటివిటీని పెంపొందిస్తుంది. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఇది గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.మొక్కలు ఎంచుకునేటప్పుడు ఈ కారణాలను పరిగణనలోకి తీసుకోండి. కొన్ని మొక్కలు ఎక్కువ కాంతిని ఇష్టపడతాయి, మరికొన్ని తక్కువ కాంతిలో బాగా పెరుగుతాయి.కొన్ని మొక్కలకు ఎక్కువ నీరు అవసరం, మరికొన్ని తక్కువ నీరు అవసరం.మీ ఇంటి అలంకరణ: మీ ఇంటి అలంకరణకు తగిన మొక్కలను ఎంచుకోండి. ఎన్కౌంటర్ చేయండి.. డబ్బు తీసుకెళ్లండి । ముఖ్యమైన విషయం: మొక్కలను ఎంచుకునేటప్పుడు, అవి విషపూరితమైనవో కావో తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఉన్న ఇళ్లలో విషపూరితమైన మొక్కలను పెంచకూడదు. చిట్కాలు: మొక్కలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచండి.మొక్కలకు తగినంత నీరు మరియు ఎరువులు అందించండి.మొక్కలను క్రమం తప్పకుండా కత్తిరించండి. మీ ఇంటిని ప్రకృతి అందంతో నింపడానికి మరియు ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు పెంచడం చాలా మంచి మార్గం.





సినిమా



# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్ట్‌లు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు





తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను‘ అని చెప్పారు.ఖ

# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్

బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉ ఒడటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల




హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# అదేంటి పాప అలా షాక్ ఇచ్చావ్..!

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హీరోయిన్స్ లిస్ట్ లో సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఉంటుంది. అమ్మడు తెలుగులో చేసిన 3 సినిమాల్లో రెండు సూపర్ హిట్ అయ్యాయి. థర్డ్ సినిమాలో కూడా తన వరకు ఓకే అనిపించుకుంది. ఐతే సినిమా రిజల్ట్ అనేది కమర్షియల్ సక్సెస్ మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి మృణాల్ ఠకూర్ ఖాతాలో ఒక ఫ్లాప్ పడినట్టే లెక్క. ప్రస్తుతం అమ్మడు అడివి శేష్ తో డెకాయిట్ సినిమా చేస్తుంది. ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో చేస్తూనే బాలీవుడ్ లో ఆఫర్లు కొట్టేస్తుంది మృణాల్. ప్రస్తుతం ఆమె నటించిన సన్నాఫ్ సర్దార్ 2 రిలీజ్ కి రెడీ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో మృణాల్ పెళ్లిపై సంచలన వ్యాఖ్యలు చేసింది. తనకు కూడా త్వరగా పెళ్లి చేసుకోవాలి, పిల్లలని కనాలని ఉందని అన్నారు మృణాల్. తల్లి అవ్వాలని తానెప్పుడూ కలలు కంటానని ఆమె చెప్పింది. ఐతే దానికి మాత్రం అసలు తొందరలేదని షాక్ ఇచ్చింది. ప్రస్తుతం తనస్ దృష్టి అంతా కూడా కెరీర్ మీద ఉందని.. ఇంకా చేయాలా చేయాలనుకుంటున్నా అందుకే పెళ్లి, పిల్లలు విషయాల గురించి ఇప్పుడు అసలు ఆలోచించట్లేదని అంటుంది మృణాల్. దాదాపు పెళ్లిపై హీరోయిన్స్ అంతా చెప్పే ఆన్సర్ ఇదే కదా అనొచ్చు. కానీ మృణాల్ ఠాకూర్ ఇప్పుడప్పుడే స్థిర పడాలనే ఆలోచన లేదు కాబట్టే తాను పెళ్లిని కొన్నాళ్లు దూరం పెడుతున్నా అని అంటుంది. పెళ్లైన హీరోయిన్స్ ఎంతైనా కెరీర్ లో వెనకపడిపోతారు. దానికి చాలామంది హీరోయిన్స్ ని ఎక్సాంపుల్ గా తీసుకుంటాం. ఐతే మృణాల్ కూడా పెళ్లి, పిల్లలు అంటే కెరీర్ కి ఎండ్ కార్డ్ పడినట్టే అని ఫిక్స్ అయ్యింది. అందుకే అలాంటి వాటికి కాస్త దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది.



# వార్ 2 ఎండ్ కార్డ్ లో సర్ ప్రైజ్.. థ్రిల్ పక్కా!



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, హృతిత్ రోషన్ కాంబోలో తెరకెక్కిన బాలీవుడ్ స్పై యాక్షన్ ఫిల్మ్ వార్ 2 కోసం ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా భారీ బడ్జెట్ తో రూపొందింది. ఈ సినిమా ఆగస్టు 14న రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎన్టీఆర్, హృతిక్ లాంటి బడా స్టార్లు ఇందులో నటించడంతో ఈ సినిమా పై భారీగా హైప్ క్రియేట్ అయ్యింది. గత మే నెలలో తారక్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్ వదిలారు. ఇప్పుడు జూలై 26న ట్రైలర్ విడుదల చేయనున్నారు. అయితే టీజర్ లో భారీ యాక్షన్ సీన్స్, ఇద్దరు స్టార్ మధ్య ఫైట్ సన్నివేశాలు సినిమాపై అంచనాలు మరింత పెంచేసింది. ఈ సినిమాలో స్టంట్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఫిదా చేస్తాయట. అలాగే ఆడియెన్స్ థ్రిల్ ఫీల్ అయ్యే అంశాలు కూడా మరెన్నో ఉన్నాయని అంటున్నారు. ఈ క్రమంలోనే మేకర్స్ మరో సర్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్లాన్ చేశారట. వార్ 2 సినిమా ఎండ్ కార్డ్ పడిన తర్వాత.. శార్వరీ వాఘ్, ఆలియా భట్ కలిసి నటిస్తున్న ఆల్ఫా సినిమాకు సంబంధించిన ఓ సీక్వెన్స్ స్క్రీన్ పై ప్లే చేయనున్నారని బీ టౌన్ లో వార్తలు వస్తున్నాయి. ఇది ప్రేక్షకులను థ్రిల్ చేయడం పక్కా సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. అయితే మొదట్నుంచి ఈ సినిమాలో షారుక్ ఖాన్ గెస్ట్ రోల్ ఉంటుందని అన్నారు. లేదంటే ఎండ్ కార్డ్ టైటిల్ తర్వాత షారుక్ సినిమా సీక్వెన్స్ ఉంటుందని ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు ఆల్ఫా ప్రచారంలోకి వచ్చింది. యశ్ రాజ్ ఫిల్మ్ తెరకెక్కిస్తున్న మరో భారీ బడ్జెట్ స్పై యాక్షన్ సినిమానే ఆల్ఫా. అయితే వార్ 2 సినిమా తర్వాత ఈ చిత్రం సీక్వెన్స్ ప్లే చేస్తే, థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియెన్స్ వార్ 2 తోపాటు ఆల్ఫా గురించి కూడా మాట్లాడుకుంటారు. అలా యశ్ రాజ్ ఫిల్మ్ సంస్థ నుంచి వార్ 2 తర్వాత ఆల్ఫానే రానుందని హింట్ ఇచ్చేందుకే మేకర్స్ ఇలా ప్లాన్ చేశారని టాక్. ఈ సినిమాలో ఆలియా, శార్వరీ రెండు వేర్వేరు బ్యాగ్రౌండ్స్ కు చెందిన ఇద్దరు యువతుల స్పై ఏజెంట్ సినిమాలాగా ఇది తెరక్కుతోంది. డిసెంబర్ లో ఈ సినిమా రిలీజ్ కానుంది.

# జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమం పట్టిష్టంగా అమలు చేయాలి

**2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం వయోజన జనాభా కార్యాచరణాత్మక అక్షరాస్యతను100 శాతం సాధించాలి**
**2025-26 సంవత్సరానికి మన జిల్లాకు 88,687 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దడమే లక్ష్యం**
**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



తిరుపతి(విజయసారథి):జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వయోజన విద్య శాఖ అధికారి మహమ్మద్ అజాద్, జిల్లా వయోజన శాఖ నోడల్ అధికారి ప్రసాద్, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, మెప్మా పిడి రవీంద్ర, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డి ఈ ఓ కె వి న్ కుమార్, ఐ సి డి ఎస్ పి డి వసంత బాయి లతో ఉల్లాస్ -అక్షర ఆంధ్ర కార్యక్రమం పై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని, ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తిరుపతి జిల్లాలో 12,085 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 2025-26 సంవత్సరానికి మన తిరుపతి జిల్లాలో 88,687 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాలని తెలిపారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ 100% వయోజన ప్రాథమిక అక్షరాస్యత సాధించాలని లక్ష్యంతో అక్షర ఆంధ్ర అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 15 -59 సంవత్సరాల వయసుగల మహిళలు, పురుషులకు, కూలీలు, ఎస్ టి, ఎస్ సి మైనారిటీలకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా (ఓఉ ఔఖీఇఉూ), ఓఇఖఓం, డి ఆర్ డి ఎ , ఐసిడిఎస్, డీఈ ఓ వంటి సంస్థల సహకారం కీలకం కానుందని, ముఖ్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యాచరణ ప్రణాళిక: ఆగస్టు 7: అక్షరాస్యత కేంద్రాల ప్రారంభం ఫిబ్రవరి 2026: బోధనా తరగతుల ముగింపు మార్చి 2026: అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ.1. విద్యా తరగతులను నిర్వహించేందుకు స్వచ్ఛంద ఉపాధ్యాయులను గుర్తించి నియమించాలి. ఈ తరగతుల్లో ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత అంశాలను బోధించాలి.2. అభ్యాసకులను తదుపరి పరీక్షకు సిద్ధం చేయాలి. ఈ పరీక్ష 2026 మార్చిలో నిర్వహించబడే అవకాశం ఉంది.కన్వర్జెన్స్ సమావేశాన్ని త్వరితగతిన నిర్వహించాలని మరియు సులభమైన అమలును నిర్ధారించేందుకు క్రింది అధికారులను మరియు శాఖలను కలిపి సమావేశం నిర్వహించాలని సూచించడమైనది:జిల్లా స్థాయి కమిటీ:1 జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ , ఛైర్మన్2 జిల్లా పరిషత్ సీఈఓ, సభ్యుడు3 డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు4 ఎ ం ఈ వి ఎ ం ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు5 మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, సభ్యుడు6 జిల్లా పంచాయతీ అధికారి, సభ్యుడు7 జిల్లా విద్యా అధికారి, సభ్యుడు8 జిల్లా ప్రజాసంబంధాల అధికారి, సభ్యుడు9 జిల్లా అధికారి, సభ్యుడు10 ఉప సంచాలకులు/నోడల్ అధికారి, పెద్దల విద్యా శాఖ సభ్యుడు-సంయోజకుడుమండల స్థాయి కమిటీ:1 మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఛైర్మన్2 డి ఆర్ డి ఏఅసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, సభ్యుడు3 మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, సభ్యుడు4 మండల విద్యా అధికారి, సభ్యుడు5 అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి/సూపర్వైజర్, పెద్దల విద్యా శాఖ సభ్యుడు-సంయోజకుడుపట్టణ స్థాయి కమిటీ1 మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్2 సిటీ మిషన్ మేనేజర్, సభ్యుడు3 మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ, సభ్యుడు4 మండల విద్యాధికారి, సభ్యుడు5 అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్/సూపర్వైజర్, ప్రౌఢ విద్యా శాఖ సభ్యులు-కన్వీనర్లుగా వ్యవహరిస్తారు.ప్రోగ్రామ్ వివరాలు:పాఠ్యప్రణాళిక వ్యవధి: 100 గంటలు15 గంటలు: ఆడియో - విజువల్ కంటెంట్40 గంటలు: తరగతి గది సెషన్లు45 గంటలు: అభ్యాస సెషన్లు ప్రోగ్రాం వివరాలు.సమయం : ప్రతిరోజూ సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు మోడ్: హైబ్రిడ్ (ఆన్లైన్, ఆఫ్లైన్)స్థలం : గ్రామ/వార్డు స్థాయిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ సెంటర్లుశాఖ అందించబోయే అంశాలు:వాలంటీర్ టీచర్లు మరియు లెక్చరర్లకు ఫంక్షనల్ లిటరసీ కోసం ప్రైమర్ పుస్తకాలు 1,2 డిజిటల్ మరియు ఆర్థిక సాక్షరత కోసం 42 డిజిటల్ చిన్న వీడియోలు, వీటిని మొబైల్ పరికరాల ద్వారా ఆన్లైన్ సెషన్ల కోసం వినియోగించవచ్చు.జిల్లా వారీగా విధించిన అభ్యాసకుల లక్ష్యాలను సంబంధిత మండలాలు, మున్సిపాలిటీల మధ్య పంపిణీ చేయాలి.తక్కువ అక్షరాస్యత శాతంతో ఉన్న ప్రాంతాలను ప్రాధాన్యతగా గుర్తించి, ఆ ప్రాంతాల్లో పూరణ విధానాన్ని అమలు చేయాలి.అమలులో పురోగతి మరియు బడ్జెట్ వినియోగాన్ని పర్యవేక్షించేందుకు, ప్రతి నెలా కన్వర్జెన్స్ సమావేశాలు నిర్వహించాలి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసేలా చూడాలని తెలిపారు.

## తుంగభద్ర నది ప్రవాహాన్ని పరిశీలించిన ఎస్ఐ ఎల్.శివాంజల్



మంత్రాలయం(విజయసారథి):ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వెనుక భాగంలో ఉన్న తుంగభద్ర నది ప్రవాహాన్ని మంత్రాలయం ఎస్సై ఎల్ .శివాంజిల్ గురువారం సాయంత్రం తన సిబ్బందితో పరిశీలించారు. గురువారం ఉదయం తుంగభద్ర డ్యామ్ నుండి ఐదు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుంది. తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నదిలోకి భక్తులను అనుమతించదని తమ సిబ్బందికి, శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశించారు. అంతేకాకుండా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న మైకుల ద్వారా భక్తులకు, గ్రామస్తులకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు శ్రీ మఠం సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు వై.సితారామి రెడ్డి.


మంత్రాలయం(విజయసారథి):పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం



అమావాస్య, గురువారం పురస్కరించుకొని మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామి రెడ్డి విచ్చేశారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజు ఆచార్, కుర్డి జయతీర్థ ఘనస్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని కుంకుమార్చన మహా మంగళహారతి చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని విశేష పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వార్డ్ మెంబర్ రామాంజనేయులు, రామయ్య,రాము, శివ, చెట్నపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులను పరామర్శించిన గంటా శ్రీనివాస్

విశాఖపట్నం/భద్రయ్యపేట(విజయసారథి): భద్రయ్యపేటలో కిడ్నీబాదితులును పరామర్శించుటకు వచ్చిన భీమిలి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు వారిని డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు కలిసి అక్కడ పరిస్థితులను వివరించారు. ఈ భద్రయ్యపేటలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు మరియు సిబ్బంది తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామని అవసరమైన వారికి తగు వైద్యం అందిస్తున్నామని తెలియచేశారు. ఇక్కడ ప్రజలెవరైనా నడుమునొప్పి, నీరసం, కాళ్ళు, వొంటి నొప్పులతో మంచానికి పరిమితమై ఉంటే వెంటనే దగ్గరలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు తెలియచేయాలని చెప్పారు కావున ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా 232వ బ్యాచ్ పౌర రక్షణ ముగింపు

విశాఖపట్నం(విజయసారథి):శాంతిపురంలోగల పౌర రక్షణ సంస్థలో సందర్భంగా 232 వ బ్యాచ్ పౌర రక్షణ మౌలిక ముగింపు కార్యక్రమం తే.24.07.2025 నాడు నిర్వహించినారు. సదరు కార్యక్రమమునకు శ్రీ కేతన్ గార్గ్,, ఐఎఎస్, కమీషనర్, జి.వి.ఎం.సీ, విశాఖపట్నం వారు ముఖ్య అతిధులుగా విచ్చేసినారు. పౌర రక్షణ సంస్థ నందు శిక్షణ పొందిన 54 మంది వాలంటీర్లు 232వ బ్యాచ్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరచినవి. అగ్ని కీలలను అదుపుచేయడం, ఆర్పివేయడం, బహుళ అంతస్తుల నుండి పౌరులను రక్షించడం, శిధిలాలలో చిక్కుకున్న వారిని వెలికితీయడం తదితర సాహస విన్యాసాలను ప్రదర్శించినారు, అలాగే పోలీస్ వైర్ లెస్ సెట్లను ఉపయోగించి కమ్యూనికేషన్ చేయడం కూడా ప్రదర్శించినారు. 232 వ బ్యాచ్ పౌర రక్షణ మౌలిక ముగింపు కార్యక్రమం సందర్భంగా వారు పౌర రక్షణ వాలంటీర్లు నుండి గౌరవ వందనం స్వీకరించినారు.ఈ సందర్భంగా ఎ. మధుసూధనరావు, ఉప పౌర రక్షణ అధికారి, ప్రత్యేక ఉప కలక్టర్ ఇంతవరకు శిక్షణ పొందిన వాలంటీర్లు అందరు ఆత్యవసర పరిస్థితులలో పిలుపు అందిన వెంటనే సేవ కార్యక్రమములు చేయుటకు ముందుకు రావలసిందిగా కోరియున్నారు. పౌర రక్షణ శిక్షణా కార్యక్రమాల కోసం, జి.వి.యం.సి తన డిజాస్టర్ మనేజ్ మెంట్ సెల్ సస్టైనబిలిటి అండ్ రెసిలేన్స్ యూనిట్ (ఎస్.ఆర్. యు). జి.వి.యం.సి ప్రాజెక్ట్ ద్వారా మద్దతను అందిస్తోంది.ఈ శిక్షణ తరగతులను నిర్విరామంగా నిర్వహిస్తున్న ఉప పౌర రక్షణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలక్టర్ ఎ. మధుసూధనరావు,తోడ్పడుతున్న ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ కేతన్ గార్గ్., కమిషనర్, జి.వి.ఎం.సీ, విశాఖపట్నం పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో ఎ. మధుసూధనరావు, ఉప పౌర రక్షణ అధికారి, ప్రత్యేక ఉప కలక్టర్, డాక్టర్ యస్. శ్రీనివాస రాజమణి, ప్రోగ్రాం డైరెక్టర్ సస్టైనబిలిటీ, రెసిలేన్స్ యూనిట్,డాక్టర్. పి రామారావు, వైద్య సిబ్బంది,ఎం. వర ప్రసాద్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్, ఎ.వి. రమణ, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మరియు అగ్నిమాపక సిబ్బంది, పోలీ కమ్యూనికేషన్ శాఖ వారు



మరియు సివిల్ డిఫెన్సు సిబ్బంది పాల్గొన్నారు.గురువారం 232 వ బ్యాచ్ పౌర రక్షణ మౌలిక ముగింపు కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు.

## పి-4 పథకంపై అధికారులు దృష్టి సారించండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**పి4,బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శి,గ్రామ సభలు ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కావేటి విజయానంద్ వీసీ ద్వారా సమీక్షించారు.వైయస్సార్**

కడప(విజయసారథి):జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో కూడిన పీ-4 పథకానికి సంబంధించినిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ,ఖ4 పాలసీ,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.విద్యుత్,ఉచిత ఇసుక పంపిణీ,హౌసింగ్ వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా



కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. గ్రామ సభల్లో గ్రేజింగ్ భూములపై తీర్మానాలు చేసి సంబంధిత శాఖలకు పంపాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, ఖ4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం,గనుల శాఖ డిడి శ్రీ వేంకట సాయి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం(విజయసారథి):పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం అమావాస్య, గురువారం పురస్కరించుకొని టిడిపి జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి విచ్చేశారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజు ఆచార్, కుర్డి జయతీర్థ ఘనస్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని కుంకుమార్చన మహా మంగళహారతి వంటి విశేష పూజలు చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంతేకాకుండా శ్రీ మఠం లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామిజి తో పాటు కలిసి పరిశీలించారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వామీజీ తిక్కారెడ్డి కు అందించారు. ఈ కార్యక్రమంలో పూజారి వ్యాసరాజా ఆచార్, పన్నగ వెంకటేశప్ప స్వామి,ఎస్సై శివాంజల్, ద్వారపాలకులు ప్రకాష్ ఆచార్, పవన్ స్వామి, విజయ్ రాణి రెడ్డి, యల్లారెడ్డి,ఉలిగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో... నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల(విజయసారథి);జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ సూచనలు దృష్టిలో ఉంచుకొని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు గురువారం వివిధ శాఖల అధికారులకు ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా. హాస్టల్ భవనాలలో శిథిలావస్థలో ఉన్న గదులలో పిల్లలను పడుకోనివ్వవద్దు.పాఠశాలలు, కళాశాలలు , రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్లలోని శిథిలావస్థలో ఉన్న గదులలో తరగతులు నిర్వహించడానికి అనుమతించవద్దని సూచించారు. అలాగే మట్టి ఇళ్లలో ఉండడానికి అనుమతించరాదు. దీనిని పక్కగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఇట్టి అంశాలలో ఏదైనా అలసత్వం వహిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com